బయోలాజికల్ సైన్సు విభాగం ఏర్పాటు జరిగే అవకాశం

(స్వకీయ విలేఖరి)

అనంతపురం, ఏప్రిల్ 20: విశ్వవిద్యాలయ గ్రాంటుల సంఘం వారికి పంపిన ప్రతిపాదనలు సమక్ష ఆమోదింపబడితే, అనంతపురంలోని పోస్ట్ గ్రాడ్యుయేట్ సెంటర్‌లో 1970–71 విద్యాసంవత్సరం నుంచి బయోలాజికల్ సైన్సు విభాగం ప్రారంభం కావచ్చునని పోస్ట్ గ్రాడ్యుయేట్ సెంటర్ స్పెషల్ ఆఫీసరు డాక్టర్. వి. ఆర్. కృష్ణన్ ఇచ్చట ఈనెల 8వ తారీఖున జరిగిన కాలేజి దినోత్సవాలు సందర్భంలో తెలియజేశారు.

ఈ ఉత్సవాలకు ముఖ్యలతిగా శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు కాణిగన్నాధరెడ్డి పాల్గొనారు. ఆయన తమ ప్రసంగంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ సెంటర్ సాధించిన పతిరాలను ప్రశంసించారు. ఈ కేంద్రం భవనాల నిర్మాణం కార్యక్రమం ఇటీవల్లో చురుకుగా సాగుతున్నదని, 1970–71 లో ఆ నిర్మాణాలు పూర్తి అవుతాయని, 1971 ఆళుకు పి. జి. సెంటరు ఇటీవల్కి మారవచ్చునని చెప్పారు. పి. జి. సెంటరు అన్ని విభాగాలలో జరుగుతున్న పని తమకు బాగా నచ్చిందన్నారు.

ఈ ఉత్సవాలకు డాక్టర్ కృష్ణన్ అధ్యక్షత వహించారు. అనంతపురం ప్రజాసమస్యల విషయాలకు ఈ కార్యకలాపాలకు పి. జి. సెంటరు విస్తరించి పని చేస్తున్నప్పుడని, అనతి కాలంలోనే ఆ కార్యకలాపాల ప్రభావం పాని పిదకన్పించగలదని ఆయన అన్నారు.

1970–71 వార్షిక నివేదికను డాక్టర్ కృష్ణన్ పఠించారు. అధ్యాపక విభాగంలో తగిన స్థితిని పదించి చేసుకొనడం జరిగిందని, పరిశోధన విభాగం విషయమై గట్టి కృషి ప్రారంభం కాగలదని తాము ఆశిస్తున్నామని ఆయన అందులో పేర్కొన్నారు.

ఈ పి. జి. సెంటరు లక్ష్యం పరిశోధనయే నని, అది దశలవారీ కార్యక్రమాన్ని అనుసరించి కొనసాగుతుందని ఆయన తెలియజేశారు.

విశ్వవిద్యాలయాం (గ్రాంటుల సంఘంవారు విశ్వవిద్యాలయం వారు తగినన్ని పెల్లో షిప్పులు, స్టూడెంటు షిప్పులు పంజూరు చేయగలరని తాము గట్టిగా ఆశుకుంటున్నామని, ఉత్తమ విద్యార్థులను ఆకర్షించగల మన్న ధైర్యం గూడా తమకు వున్నదని డాక్టర్ కృష్ణన్ పేర్కొన్నారు.

ఈ సందర్భంలో డాక్టర్ కృష్ణన్ పి. జి. సెంటర్‌లో బయోలాజికల్ సైన్సు విభాగం కల్పాలు విషయమైన ప్రతిపాదన సంగతి చెప్పారు.

ఇప్పుడు మనం అత్యంతము మహత్వ పూర్ణమైన కాలాన్ని చూస్తున్నాము. ప్రపంచం అంతటా గూడా విద్యాసంస్థలలో పరివర్తనలు, తీవ్రమైన మార్పులు జరుగుతూ వున్నాయి అన్నారు.

తెలుగు విభాగం ప్రొఫెసరు డాక్టర్ మహాదేవశాస్త్రి హాస్టల్ నివేదిక పఠించారు.

ముఖ్యఅతిథి అయిన శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు డాక్టర్ రెడ్డి తమ సమాధానంలో, పి. జి. సెంటర్ అభివృద్ధిని ప్రశంసించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం విద్యారంగం ఎంతగానో అభివృద్ధి చెందింది. ఇందుకు మన పరిపాలకులను, రాజకీయ నేతలను అభినందించవలసి వుంది. ఒక విశ్వవిద్యాలయం వున్నదంటే, భూమి అభివృద్ధి, ప్రమాణము అందులో జరిగే పుణ్యాత్మక క్రియాకలాపం పీద ఆధారపడి వుంటాయి. ఆ విశ్వవిద్యాలయం విస్తరణ కార్యక్రమాలు సమాజంలో అభివ్యాప్తమై, కాలం విసిరే సవాళ్లను ఎదుర్కొనగల్గాలి అన్నారు.

డాక్టర్ జగన్నాథరెడ్డి, డాక్టర్ కృష్ణన్ ఇద్దరూ గూడా తమ ప్రసంగాలలో పి. జి. సెంటర్‌లో విద్యపూర్తి చేసుకొని వెళ్లే విద్యార్థులు తమ శ్రేష్ఠత్వంచేత, సామర్థ్యంచేత ఈ సెంటర్ యొక్క కీర్తిని విస్తరింప చేయాలని, ఉన్నత లక్ష్యాలు కలి వుండాలని ఉదాటించారు.

విజ్ఞాన శాస్త్రోత్సవం చేసిన ఆంధ్ర విద్యార్థులకు మంచి పేరు ప్రతిష్ఠలు వున్నాయని, ఈ యుదార్థాన్ని ఈ విద్యార్థులు పదిలపర్చుకోవాలని ఉద్బోధించారు.

ఉత్సవాంతంలో డాక్టర్ డి. జె. రెడ్డి బహుమతులు పంపిణీచేశారు.

తేన్పరి నిధాన కేంద్రాల అవసరం

8 వ తేదీ సాయంత్రం డాక్టర్ డి. జె. రెడ్డి అనంతపురం రోటరీ క్లబ్బు సభ్యుల సమావేశంలో కూడా మాట్లాడారు. దేశంలో కాన్సర్ వ్యాధి అధికం అవుతున్నదని, అందువల్ల రోటరీ క్లబ్బువారు కాన్సర్ నిదాన కేంద్రాలను ప్రారంభించడం బాగుంటుందని ఆయన ఆ సందర్భంలో సూచించారు.

పొగ త్రాగడము, పొగాకు నమలడము, తమలపాకులు వేయడము, మొదలైన అనేక అలవాట్లు కారణంగా ఈ వ్యాధి కేరళ, కన్యాకుమారి, ఆంధ్రప్రదేశ్‌లో బాగా పెరుగుతున్నదని, ఈ వ్యాధి అధికంగా హిందువులలో కన్పిస్తున్నదని అన్నారు.

నాలుక గీసుకునే పరికరాల వినియోగం గూడా కాన్సర్ వ్యాధిని తెచ్చి పెట్టగలదని డాక్టర్ రెడ్డి వెల్లడి చేశారు. ఆ పరికరాలతో నాలుక గీసుకున్నప్పుడు నాలుక ఉత్పాదితం కావడము, అదికాస్తరుకుదారితీయడము జరుగవచ్చునని చెప్పారు.

తక్కువ జీతాలు సంపాదన చేసేవారిలో కాన్సర్ వ్యాధి అధికంగా కన్పిస్తున్నదని, చెప్పులు లేకుండా పల్లెపట్టులలో చేలల్లో పడిచేవారికి గూడా కాన్సర్ వ్యాధి రావడం కన్పిస్తున్నదని చెప్పారు.

డాక్టర్ రెడ్డికి అనంతపురంరోటరీక్లబ్ అధ్యక్షులు శ్రీ డి. అళ్వత్తప్ప స్వాగతం ఇచ్చారు. అనంతపురంలో లా కాలేజి ఏర్పాటు చేయవలసిందిగా ఆయన రోటరీ తరపున, అనంతపురం ప్రజల తరపున కూడా వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులను అభ్యర్థించారు.

కార్యదర్శి వందన సమర్పణ చేశారు.

—:o:—

గుడివాడ హోమియో కళాశాల అభివృద్ధి

మంత్రి సుదేవరావు హామీ

గుడివాడ, ఏప్రిల్ 20: వ్యాధిని నిర్ణయించి ఆలోచించి హామియో మందులను ఎన్నిక చేయుటలో కష్టపడాలని, హామియో వైద్య విధానం బహుళ వ్యాప్తికన్నా పరిమిత వ్యాప్తి తోనే అన్ని తరగతుల వారికి, ముఖ్యంగా బీద లకుమేలుకలుగుతుందని నిన్నసాయంత్రం డా గురురాజు ప్రభుత్వ హామియో కళాశాలలో జరిగిన వార్షికోత్సవములో పాల్గొన్న ఆంధ్ర ప్రదేశ్ సమాచార శాఖామంత్రి శ్రీ ఎ. సుదేవరావు అన్నారు.

కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ పి. ఎస్. శాస్త్రి యీ పథకు అధ్యక్షత వహించారు.

శ్రీ సుదేవరావు మాట్లాడుతూ డా. గురురాజు, జయసూర్యగార్లను దేశంలో తెలియని వారు లేరని వారు హామియోపతి వైద్యంలో ఎవరికీ సేవచేశారని ప్రస్తుతించారు. ఈ కళాశాల అభివృద్ధికి తాము కృషి చేయుగలమని మంత్రి హామీ ఇచ్చారు.

అధ్యక్షత వహించిన శ్రీ పి. యస్. శాస్త్రి మాట్లాడుతూ హామియోపతి వైద్య ధరలు తక్కువ వుండుట వలన అన్ని తరగతుల వారికి అందుబాటులో ఉండగలదని, యిప్పుడు ఎక్కువ గ్రామాలలో వైద్య సదుపాయం పరిగా లేకుండా ఉన్నదని అన్ని వైద్యములలోకి హామియోపతి తక్కువ కాబట్టి ఎక్కువ సంఖ్యలో హామియోపతి వైద్యులను ప్రజలకు ఉపయోగపడగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. హామియోపతికి ప్రాక్టికల్ ట్రైనింగ్ అవసరం అన్నారు

స్థానిక ఎం. ఎల్. ఏ. శ్రీ ఎర్నేని సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పేదలకు ఎక్కువ వైద్య సదుపాయములు కలుగజేయాలన్నారు

తొలుత కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. కుటుంబరావు అతిథులను పరిచయం గావించారు. ఎం. తిక్కెమెరొండము సమర్పిస్తూ కళాశాల యింతవరకు సాధించిన ప్రగతిని వివరిస్తూ కాలేజికి అనుబంధముగా 100 పడకలతో సర్జికల్ వార్డు అవసరము అని దీనికి ప్రభుత్వం సహాయపడగలదని విజ్ఞప్తి చేశారు. విద్యార్థి సంఘ కార్యదర్శి శ్రీ కె. వి. సుబ్బారావు కళాశాల వార్షిక నివేదిక సమర్పించారు. శ్రీమతి పుణిశెట్టి వివిధ ఆటలలో గెలుపొందిన విద్యార్థి, విద్యార్థినులకు బహుమతులు పంచిపెట్టారు. (స్వ.వి.)

—:o:—

జనసంఘం వారి నిరాహారదీక్ష

కేంద్రప్రభుత్వ బడ్జెటు విరసనగా

విజయవాడ, ఏప్రిల్ 20: కేంద్ర ప్రభుత్వ బడ్జెటులోని అధిక పన్నులకు విరసనగా 12 వ తేదీన ఇక్కడ జనసంఘం పక్షాన సామూహిక నిరాహార దీక్షా కార్యక్రమం నిర్వహింపబడింది.

1 వ టపునులోని హెడ్ పోస్టాఫీసువద్ద 12 మంది నిరాహారదీక్ష సాగించారు. వీరందరు పాయంత్రం సబ్ కలెక్టరు కార్యాలయంవద్ద దీక్షా విరమణ చేశారు. జన సంఘం సభ్యులు, దీక్షాపరులు అందరూ ఒక పెద్ద పూలదండతో వెళ్లి సబ్ కలెక్టరుకు ఒక మెమొరాండం సమర్పించారు. అందులో బడ్జెటులో సామాన్య మానవునికి అవసరమైన వస్తువులపై పన్నులద్దు చేయాలని కోరారు. భారతదేశ పరులను పెంచటానికి, రాష్ట్ర అభివృద్ధికి, నిరుద్యోగులలో నీటి యెద్దడి, పట్టణ పారిశుద్ధ్య సమస్యలు పరిష్కరించటానికి కొన్ని సూచనలు చేశారు.

12 సాయంత్రం గాంధి నగరంలో జరిగిన బహిరంగ సభకు శ్రీ కొట్టిపాటి మురళీమోహన్ అధ్యక్షత వహించారు శ్రీయుతులు కొమరగిరి కృష్ణమోహనరావు, టి. వి. ఎల్. నరసింహారావు, తోట వెంకటేశ్వరరావు ప్రసంగించారు. శ్రీ గొల్లపుంటి వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

బెంగుళూరులో వాతీత యోగశాస్త్ర శిక్షణ శిబిరం

విజయవాడ, ఏప్రిల్ 20: బెంగుళూరులో ఏప్రిల్ 20 నుండి మే 10 వ తేదీవరకు మహర్షి మహేష్ యోగిగారి వాతీతయోగ సాధన శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తారని విజయవాడ శాఖ కార్యదర్శి శ్రీ డి. పి. మోహనరావు ప్రకటించారు.

రాష్ట్రీయ విద్యాలయ అధ్యాపకులు కళాశాలలో ఈ శిబిరం నిర్వహింపబడుతుంది. మహర్షి యోగి 20వ తేదీకి బెంగుళూరు చేరుకుంటారు.

ఈ శిబిరంలో సాధనతోపాటు ఈ యోగశాస్త్ర విశేషములను కూడా ప్రసంగాలు బోధ చేస్తారు.

పశ్చిమగోదావరిలో మధ్యకాలపు వరి పెరు

జిల్లాపరిషత్ తీర్మానం

ఏలూరు, ఏప్రిల్ 20: పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్తు సాధారణ సమావేశంలో, రాబోయే సార్వా పంట తరుణం తరువాత నుంచి మధ్యకాలపు పరిపంట పథకాన్ని జిల్లాలో అమలు జరిపేందుకు ఏకగ్రీవంగా తీర్మానింపబడింది. ఈ పథకం ప్రకారం ఎచ్చే సార్వా తరుణంలో అక్కుళ్ల పంట నవంబరు 3 వ వారంలో కోతలు పూర్తి కానాలే, వెంటనే దాళ్వా పైరు పండించే నిమిత్తం నీరు, ఏప్రిలు 1971 నెలాఖరు వరకూ సరఫరా చేయబడుతుంది. ఇందు నిమిత్తం రైతులు, ముంగారి దాళ్వాకు డిసెంబరు 18 ప్రాంతంలో వరినాట్లు వేసే ఎద్దతికి బదులుగా, సార్వా కోతలైన వెంటనే 10, 12 రోజులలో దాళ్వా వరినాట్లు వేయవలసి వుంటుంది. ఫిబ్రవరి నెలాఖరు వరకే నీరు సప్లై చేయబడుతుంది కనుక, డిసెంబరు మొదటి వారానికే నాట్లు ముగింపు వలసి వుంటుంది. ఈ పంట కమునైన వరి వంగడములు విత్తనాలు జిల్లాలో లభించగలవనీ, వానిని గురించి జిల్లా సాంద్ర వ్యవసాయ పథక నిర్వహణాధికారి సభ్యులకు వివరీకరించారు.

ఎచ్చే దాళ్వా పంట తరుణంలో సాధారణంగా యీ వ్యవబడుతుండే అదనపు దాళ్వా విస్తీర్ణపు అనుమతులు ఈ పథకం కింద పంట పండించే రైతులకు మాత్రమే ఇవ్వడానికి కూడా నిర్ణయించబడింది. ఈ పథకం క్రింద ఇవ్వదగు అదనపు దాళ్వా అనుమతులు స్థిరీకరించడానికి, ఈ నెల 29, 30 తేదీలలో సెట్టిపేటలో రెవిన్యూ, పి. డబ్ల్యు. డి. శాఖల అధికార్ల సమావేశం ఏర్పాటు చేయబడింది. కనుక, ఈ పథకం క్రింద దాళ్వా చేసికొనదలచిన రైతులు వెంటనే తమ దరఖాస్తులు బ్లాక్ అభివృద్ధి అధికార్లకు పంపుకొనవలసినదిగా ఆదేశింపబడింది. (స్వ.వి.)

—:o:—

ఊరడిమూడిలో 47 గుడిసెల దగ్ధం

అమలాపురం, ఏప్రిల్ 20: తూర్పు గోదావరి జిల్లా కొత్తపేట తాలూకా పూడి మూడి గ్రామంలో 47 తాటి ఆకుగుడిసెలు, 20 బస్తాల ధాన్యం పురి దగ్ధమైనాయి. నష్టము సుమారు 45 వేలు అంచనా వేయబడింది.

అమలాపురం అగ్నిమాపక అధికారి శ్రీ ఎస్. వి. రామారావు బృందము మంటలను అదుపులోకి తీసుకొని వచ్చారు. (స్వ.వి.)

ఆంధ్ర సహా పెక్కురాష్ట్రాలలో సోయాబీన్ పండించే కృషి

1973-74 నాటికి లక్షా 20 వేల హెక్టార్ల భూమిని ఈపంటకిందకు తెచ్చేకార్యక్రమం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20: మాన, మాంసపు కృత్తులు అధికంగా ఉండే సోయాబీన్ పంట దేశంలో ఒక ముఖ్యమైన వాణిజ్య పంట కాబోతున్నది.

ప్రస్తుతం దేశమంతటి 6 వేల హెక్టార్ల భూమిలో మాత్రమే సోయాబీన్ పండిస్తున్నారు. ఎచ్చే ఖరీఫ్ పంటకాలంలో 16 వేల హెక్టార్ల భూమిని ఈ పంట క్రిందకు తీసుకురావడం జరుగుతుంది. 1973–74 నాటికి 1,20,000 హెక్టార్ల భూమిని ఈ పంట క్రిందకు తీసుకురావాలని తలపెట్టారు.

ఇటీవల కొంతకాలం క్రితం వరకు కూడా సోయాబీన్ పంట హిమాలయ ప్రాంతంలోని కొన్ని కొండ జిల్లాలకు, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితమై ఉండేది.

ఇటీవల 1967 లో ప్రారంభమైన అఖిల భారత సమన్వయ ప్రాజెక్టు క్రింద జరిగిన పరిశోధనవల్లను, పంత్‌నగర్, జబల్‌పూర్ వ్యవసాయ విశ్వవిద్యాలయాలలో జరిగిన పరిశోధనవల్లను, దేశంలో విస్తారంగా సాగు చేయడానికి అనువైన సోయాబీన్ రకాలను కనుగొనడం జరిగింది.

ఈ పరిశోధన ఫలితాలు ప్రతిపదికగా అమెరికా నుంచి నాలుగు రకాల సోయాబీన్ విత్తనాలను 42 టన్నుల మేరకు దిగుమతి చేసుకుని, పంత్‌నగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోనూ, జాతీయ విత్తనాల సంస్థ ఆధ్వర్యంలోను వాటిని వృద్ధిపరచడం జరిగింది. 1969 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ మేలురకం విత్తనాల అభివృద్ధికృషికి పూనుకున్నాయి. తత్ఫలితంగా 1970–71 నాటికి 28 వేల హెక్టార్ల భూమిలో ఈ పంట పండించడానికి అవసరమైన 2065 టన్నుల విత్తనాలు లభ్యమయ్యే అవకాశం ఏర్పడింది.

సోయాబీన్ పండించే కార్యక్రమాన్ని ముఖ్యంగా ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, జమ్మూ–కాశ్మీర్, హిమాలయవల ప్రదేశ్, పంజాబ్, గుజరాత్, మైసూరు రాష్ట్రాలలో చేపట్టారు.

అయితే ఈ నూతన పంగడాలను ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, హర్యానా, రాజస్థాన్, బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో కూడా బాగా పండించవచ్చునని పరిశోధకులు చెబుతున్నారు.

దక్షిణాది రాష్ట్రాలలో నీటి పారుదల సదుపాయాలు కల ప్రాంతాలలో రబీ పంట కాలంలో వేరుశనగ వేయడం పరిపాటి. అయితే ఇకుక భూములలో మాత్రమే ఈ పంట పరిమితమై ఉంటోంది. దీనికి మారుగా సోయాబీన్‌ను సల్లచేగడి భూములలో కూడా పండించవచ్చు.

—:o:—

తాత్కాలిక ఉపాధ్యాయులు

వేసవి సెలవుల్లో సర్వేను కొనసాగే అవకాశం

విజయవాడ, ఏప్రిల్ 20: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయులసంఘం కార్యదర్శి శ్రీ పి. శ్రీరామ మూర్తి ఒక ప్రకటనలో ఈ క్రింది విధంగా తెలిపారు:

రాష్ట్రంలో పరిషత్తులు, సమితులు, మున్సిపాలిటీలు, ఎయిడెడ్ మేనేజిమెంట్ల ఆధ్వర్యమున గల ఎలిమెంటరీ, సెకండరీ స్కూళ్లలోని తాత్కాలిక ప్రాతిపదికపై నియమించబడిన పూర్తి అర్హతలున్నట్టివారిని, లేనట్టివారిని టీచర్లను వేసవి సెలవుల్లోకూడా సర్వీసులో కొనసాగించుటకు వీలును కల్పించాలన్న ఉపాధ్యాయుల అభ్యర్థనను రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించి ఉత్తర్వులను మొన్న జారీ చేసింది. ఉపాధ్యాయుల పక్షాన వెల్లిన రాయబార వర్గంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ యూనియన్ కార్యదర్శి, పనైక్య కార్యవరణ సంఘ కన్వీనరు శ్రీ పి. శ్రీరామమూర్తి, స్టేట్ టీచర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ జి. రామచంద్రారెడ్డి, టైఫర్‌కేటెడ్ కోర్సు ఉపాధ్యాయుల రాష్ట్ర సంఘ అధ్యక్షులు శ్రీ పి. రామచంద్రరావు ఉన్నారు. కాపు సంఘపు సభ్యులు శ్రీ వి. పి. రామచారిగారు కూడా ప్రతినిధి వర్గంలో ఉన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రిని, విద్యామంత్రిని, తదితర విద్యాశాఖ అధికారులను ఈ ప్రతినిధివర్గం ఏప్రిల్ 17, 18 తేదీల్లో కలిసికొని అభ్యర్థన చేశారు.

సమ్మె కాలం సెలవుగా పరిగణన

ఈ ప్రతినిధి వర్గసభ్యులు ప్రభుత్వానికి చేసిన సంయుక్త ముఖ్య అభ్యర్థనలో టీచర్ల సమ్మెకాలాన్ని సెలవుగా పరిగణించాలనివున్నది. ముఖ్యమంత్రితో సంప్రదించినమీదట విద్యాశాఖ మంత్రి ఈ ప్రతినిధి వర్గానికి ఇలా చెప్పారు.

69 నవంబరు 12వతేదీన సమ్మెరోజును క్యాజువల్ లీవుగాగాని, స్పెషల్ క్యాజువల్‌లీవుగా గాని పరిగణించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. మార్చిలో జరిగిన సమ్మెరోజులకు ఉపాధ్యాయులకు గజెటెడ్ లీవు పైగాని, కమ్యూటెడ్‌లీవుపైగాని పూర్తి అర్హతలున్నట్టివారికి, లేనట్టివారికి టీచర్లను వేసవి సెలవుల్లోకూడా సర్వీసులో కొనసాగించుటకు వీలును కల్పించాలన్న ఉపాధ్యాయుల అభ్యర్థనను రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించి ఉత్తర్వులను మొన్న జారీ చేసింది. ఉపాధ్యాయుల పక్షాన వెళ్లిన రాయబార వర్గంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ యూనియన్ కార్యదర్శి, పనైక్య కార్యవరణ సంఘ కన్వీనరు శ్రీ పి. శ్రీరామమూర్తి, స్టేట్ టీచర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ జి. రామచంద్రారెడ్డి, టైఫర్‌కేటెడ్ కోర్సు ఉపాధ్యాయుల రాష్ట్ర సంఘ అధ్యక్షులు శ్రీ పి. రామచంద్రరావు ఉన్నారు. కాపు సంఘపు సభ్యులు శ్రీ వి. పి. రామచారిగారు కూడా ప్రతినిధి వర్గంలో ఉన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రిని, విద్యామంత్రిని, తదితర విద్యాశాఖ అధికారులను ఈ ప్రతినిధివర్గం ఏప్రిల్ 17, 18 తేదీల్లో కలిసికొని అభ్యర్థన చేశారు.

వెంపాల సూర్యనారాయణ శాస్త్రి పదవీ విరమణ

అంబాజీపేట, ఏప్రిల్ 20: తూర్పు గోదావరి జిల్లా మోదేకుర్రు సంస్కృత కళాశాలలో ఆంధ్రోపన్యాసకులుగా పనిచేసి, పదవీ విరమణ చేస్తున్న విద్వత్కవి బ్రహ్మశ్రీ వెంపల సూర్యనారాయణశాస్త్రికి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ రాణి నరసింహశాస్త్రి అధ్యక్షతన, పిల్లోలు సభ జరిగింది.

ఉపాధ్యాయ, విద్యార్థి బృందము సంయుక్తంగా శ్రీ శాస్త్రిగారిని, సూతన పద్యాలు మాట పదహారు రూపాయల బహూకరించారు. శాస్త్రిగారి పాండిత్య ప్రకర్షగూడా సౌజన్యత, మహాకవిత్వము, సచ్ఛీలము, శిష్యవాత్సల్యములను గూర్చి సర్వశ్రీ కొంపెల్ల సుబ్బరాయశాస్త్రి, నేరుపల్లి వీర భద్రశర్మ, అలపాటి గిరిధారిశాస్త్రులు తోపాటు రామయోగీశర్మ, శ్రీ పాద సోమేశ్వరశాస్త్రి ప్రభృతులు ప్రసంగించారు.

విద్యార్థుల తరపున శ్రీ బుజుబు ఆనందతమ సుబ్రహ్మణ్యం, గంధి కృష్ణమూర్తి, చంద్రలేఖ, కొంపెల్ల సత్యనారాయణ, సామవేదం సత్యనారాయణ ప్రసంగించారు.

శ్రీ శాస్త్రి తనకు జరిగిన సన్మానమునకు కృతజ్ఞతలు తెలుపుతూ సంస్కృత కళాశాల విద్యార్థులు ఇట్టి ఆర్థిక సన్మానములు తలపెట్టుటకంటే గురువుపై ఎడ భక్తి విశ్వాసములు, జిజ్ఞాసము, చదువుల ఎడ శ్రద్ధాసక్తులు పెంచుకొనుట శ్రేయోదాయకమని అన్నారు. (స్వ.వి.)

హైదరాబాద్ కార్పొరేషన్ వ్యవహారాలు

దర్యాప్తుకు ఎ. కినాధన్ నియామకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 20: హైదరాబాద్ నగరపాలక సంఘం పరిపాలనకు సంబంధించిన వివిధ అంశాలను పరిశీలించి దానిని మెరుగుపరచడానికిమార్గాలను సూచించడానికి మునిసిపల్ పరిపాలన డైరెక్టర్ శ్రీ లోక నాధన్‌ను ప్రత్యేక అధికారిగా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.

దర్యాప్తు విషయంలో 10 అంశాలను ప్రభుత్వం తన ఉత్తర్వులో పేర్కొన్నది. వాటి విషయమై దర్యాప్తు జరిపి ప్రభుత్వానికి నివేదించాలి.

పురపాలక సంఘం సర్వసభ్య సమావేశం వారు అధికారాలనుమించి పుండుకు పాతున్నారని, స్థానిక సంఘం తీర్మానాలను తరచు మారుస్తున్నదని, పదవీ విరమణ చేసిన వారికి తిరిగి ఉద్యోగాలు యిస్తున్నారన్న అంశాల పరిశీలన, ఆర్థిక వ్యవహారాల పరిశీలన వంటివి ముఖ్యమైనవి.

ప్రత్యేక అధికారి తన నివేదిక సమర్పించడానికి కాల పరిమితిని నిర్ణయించి చేయలేదు. అయితే వనిని వెంటనే ప్రారంభించవలసిందిగా కోరడం జరిగింది.

రాజధాని నగరం విస్తరిస్తున్న దృష్ట్యా కార్పొరేషనును ఎక్కువ పనులు అవ్యాకత సమస్య రాష్ట్రప్రభుత్వానికి, కార్పొరేషనుకు మధ్య వివాదానికి గురవుతున్నది.

ప్రభుత్వం యిచ్చే రు. 40 లక్షల గ్రాంటు ఇరతులకు లోబడి ఉండరాదని కార్పొరేషన్ కోరుతున్నది. బర్బు నిర్ణయించే అధికారం తమకు ఉండాలని కార్పొరేషన్ పేర్కొంటున్నది.

హైదరాబాద్‌లో గిన్‌పార్కువద్ద సికింద్రాబాద్‌లో క్లాక్ టవర్‌వద్ద స్మారక చిహ్నాలు నెలకొల్పాలని కార్పొరేషన్ నిర్ణయించినప్పటికీ దాని కత్తరూపం దాల్చింది.

స్థానిక చిహ్నాలు నెలకొల్పడానికి ముందుగా ప్రభుత్వం ల ప్రాంతంలోని పోలీసులను పంపింది.

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు

హైదరాబాద్, ఏప్రిల్ 20: విద్యుచ్ఛక్తి శాఖ సంయుక్త శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు ఏప్రిల్ 20 వ తేదీన పదవీ విరమణ చేస్తున్నారు. ఏప్రిల్ 20 వ తేదీన పదవీ విరమణ చేస్తున్నారు. ఏప్రిల్ 27 ఉదయం రాష్ట్రానికి తిరిగివస్తారు.

భూసార పరిశీలన, ఎరువుల వినియోగం

హైదరాబాద్‌లో కార్యక్రమం ఏర్పాటు

హైదరాబాద్, ఏప్రిల్ 20: భూసార పరీక్ష, ఎరువుల వాడకంలకు సంబంధించిన పర్క్ షెడ్యూలు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖవారు ఏప్రిల్ 20, 21 లో ఇక్కడి హెల్త్ భవన్‌లో ఏర్పాటు చేస్తున్నారు.

భూసార కెమిస్టులు, వ్యవసాయ కెమిస్టులు–ఎంటర ప్రత్యేక నిపుణులు, పరిశోధన నిపుణులు, ఎరువుల పరిశ్రమవారు, రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయంవారు పాల్గొనగలుగుతారు.

భూసార పరీక్షా పాటవాన్ని పెంపొందించడం, వివిధ పంటలకు ఎరువులు ఎలా వినియోగించగలిగినది మొదలైనవి.

ప్రారంభోత్సవానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టరు అధ్యక్షతన ఏప్రిల్ 18వ తారీఖు నిరోజు భూదానోద్యమాన్ని ప్రారంభించిన యీ గ్రామంలోనే ప్రార్థనా సమావేశంలో వేయి రూపాయలు సమూలు అయినాయి.

—:o:—

గ్రామస్వరాజ్య నిధి వసూలు

ఆంధ్రప్రదేశ్ నుంచి రు 14లక్షల సేకరణ కృషి

హైదరాబాదు, ఏప్రిల్ : 20–పిస్టంబరు 11వ తేదీన ఆచార్య వినోబా 75వ జన్మ దినోత్సవ సందర్భంగా బహూకరించడానికి గ్రామస్వరాజ్య నిధికి ఆంధ్రప్రదేశ్ రు 14 లక్షలు వసూలు చేయవలసి ఉన్నదని ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి వారు వెల్లడించిన పత్రికా ప్రకటన నుండి తెలుస్తున్నది. దేశం మొత్తం మీద ఈ నిధికి కోటి రూపాయలు వసూలు చేస్తారు.

నిధి వసూలు మొన్న పాలంపల్లిలో ప్రారంభించారు. 10 సంవత్సరాల క్రితం ఏప్రిల్ 18వ తారీఖు నిరోజు భూదానోద్యమాన్ని ప్రారంభించిన యీ గ్రామంలోనే ప్రార్థనా సమావేశంలో వేయి రూపాయలు వసూలు అయినాయి.

విద్యుత్ సామగ్రి సప్లయి నిలుపుదల

పశ్చిమగోదావరి మెట్ట తాలూకా రైతుల కడగండ్లు

వింతలవూడి, ఏప్రిల్ 20: పెద్దబాడెం, చింతలపూడి, కామవరపు కోట, జంగారెడ్డి గూడెం స్కీముల క్రింద 3000 మోటాలకు, రైతులు బ్యాంకుల ద్వారా, రు. 90 లక్షలు బుణం, విద్యుత్ బోర్డుకు అందజేశారని, రైతులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, తీవ్ర జన్యతా ప్రయత్నంవల్ల వివిధ ప్రాజెక్టులు పంజారు కాబడినాయని కాపు సభ్యులు శ్రీ గద్దె విష్ణుమూర్తి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

డాక్టర్ కె. ఎల్. రావు, శ్రీ వాసు వెంగళ రెడ్డి, శ్రీ యం. టి. రాజు శ్రీ పి. నరసింహులు శ్రీ బి. గోపాలరావు వగైరా ప్రముఖుల, ప్రారంభోత్సవములు జరిపారు. 6 మాసాల నిత్య ప్రయత్నం వల్ల, స్థానికంగా సిమ్మెంటు స్థంభాలు పాడుకోవానికి మాత్రం అనుమతి లభించింది. 1969–70 సాలీనా, చింతలపూడి, పోలవరం తాలూకాల్లో స్కీములో పూర్తి చేయవలసిన గ్రామాలు 19 అసంపూర్తిగా ఆగిపోయినవి. కావలసిన సామగ్రి బోర్డుగా సప్లయి లేదు. బడ్జెట్టు సమావేశంలో ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చామన్నారు.

మెట్ట తాలూకాల రైతాంగం, కరువు అతివృష్టి, అనావృష్టి, తుపాను, వడగళ్ల వర్షాలవల్ల పడరాని పాట్లు పడుతున్నారు. 200 ట్రాన్స్‌ఫార్మర్లు, 100 కండక్టరు డ్రమ్ములు, 400 డిస్కులు, 2000 సిమ్సు, ఇన్సులేటర్లు వగైరా తక్షణం సహాయం చేయాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఇందుకు ఏమాత్రం జాప్యం జరిగినా, గత 5, 6 సంవత్సరాలుగా కరువు కాటకాలతో బాధపడుచున్న మెట్ట రైతాంగానికి తీరని నష్టము వాటిల్లగలదన్నారు.

—:o:—

అవసరాల ఆధారంగా వేతనాలు

రైల్వే మజ్దూర్ యూనియన్ సభలో శ్రీ ప్రియగుప్త ఉద్ఘాటన

విజయవాడ, ఏప్రిల్ 20: ఉద్యోగుల అవసరాలను ఆధారం చేసుకుని వేతనాలు నిర్ణయించాలని, కనీస వేతనానికి 10 రెట్లుకు మించి గరిష్ఠ వేతనం వుండకూడదని పి. ఎస్. పి. నాయకులు శ్రీ ప్రియగుప్త ఇక్కడ వ్యక్తపరచారు.

10 రకాలుకుమించి వేతనపు స్కేళ్లు వుండనవస

తమిళనాడు కొత్త కాంగ్రెసు మహాసభ

జయప్రదమైనదని బ్రహ్మానందరెడ్డి వ్యాఖ్య

తిరుపతి, ఏప్రిల్ 20 : ఈ నెలలోని వార్ధాగుమిపెద్ద ఏర్పాటైన తమిళనాడు కాంగ్రెసు సంఘం (కొత్త) రాజకీయ మహాసభ బహ్మాండంగా జయప్రదం అయినదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నిన్న వ్యాఖ్యానించారు.

ఆ మహాసభకు హాజరై ఇక్కడకు తిరిగి వస్తూ అనంతరం ఏప్రికా విలేకరులకు అడిగిన ప్రశ్నలకు శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రత్యుత్తరమిస్తూ, ఆ మహాసభ బ్రహ్మాండంగా జరిగిందని నేను భావిస్తున్నాను అని తెల్పారు.

పశ్చిమాసియా పట్ల అమెరికా వైఖరిలో మార్పు

లెబనాన్ విదేశాంగ మంత్రి సూచన: బేరూట్‌లో జోసెఫ్ సిస్కో చర్చలు

బేరూట్, ఏప్రిల్ 20: అమెరికా లధ్యక్షుడు నిక్సన్‌కు సీనియర్ సలహాదారుడైన జోసెఫ్ సిస్కో లెబనాన్ ప్రధాని రషీద్ కరామీతో చర్చలు జరిపిన తర్వాత నిన్న రాత్రి లెబనాన్ బయలుదేరి వెళ్లారు.

శ్రీ సిస్కో రాక సందర్భంలో బేరూట్‌లో అమెరికాకు వ్యతిరేకంగా ప్రదర్శనలు జరిగాయి.

పశ్చిమాసియా సమస్యపై లెబనాన్ అధ్యక్షుడు చార్లెస్ హెలో, ప్రధాని కరామీ, విదేశాంగ మంత్రి సలీమ్ హజ్జలతోనూ సిస్కో సుదీర్ఘమైన చర్చలు జరిపారు. ఇజ్రాయిల్ అక్రమించుకున్న అరబ్ భూభాగాలను ఖాళీ చేయాలని, పశ్చిమాసియాలో వివిధ దేశాల మధ్య శాంతి స్థాపన జరగాలని 1967 నవంబరులో భద్రతా మండలి చేసిన తీర్మానాన్ని అమెరికా పూర్తిగా బలపరుస్తున్నదని పునరుద్ఘాటించారు.

పశ్చిమాసియాలోని అన్ని దేశాల ప్రజల ఆమోదాలను, ఆకాంక్షలను తీర్చగలిగినప్పుడే ఈ ప్రాంతంలో సుస్థిరమైన శాంతి నెలకొంటుందని, సమస్యకు శాంతియుత పరిష్కారం సాధ్యపడుతుందని ఆయన అన్నారు.

లెబనాన్ విదేశాంగ మంత్రి హజ్జ తన నివేదికలకు కట్టుబడుతూ, అమెరికా వైఖరిలో మార్పు వస్తున్నట్లు కనబడుతున్నదని, అరబ్ దేశాలతోను, ముఖ్యంగా ఈజిప్టుతో సంబంధాలు మెరుగుపరచుకోవాలన్న అభిలాషను సిస్కో వ్యక్తం చేశారని చెప్పారు.

సిస్కో బైరూట్ నుంచి స్పెషల్ విమానంలో ఇక్కడకు వచ్చారు. సిస్కో ప్రయాణం చేసినప్పుడు విమానాన్ని పౌరవిమానాశ్రయంలో గాకుండా సైనిక స్థావరంలో దింపారు. సైనిక స్థావరం చుట్టూ సైనిక గస్తీ కట్టుదిట్టంగా ఏర్పాటు చేశారు. సిస్కో సైనిక రక్షణగల ఒక హెలికాప్టర్‌లో బయలుదేరి అమెంకా రాయబారి భవనానికి వెళ్లారు.

సిస్కో బేరూట్‌లో 90 నిముషాలు మాత్రమే వుండి లెబనాన్ నాయకులతో చర్చలు జరిపి లెబనాన్ వెళ్లిపోయారు.

నిన్న కుండపోతగా వర్షం కురుస్తున్నప్పటికీ బేరూట్ నగరమంతటా వేలాది ప్రజలు అమెరికా వ్యతిరేక ప్రదర్శనలు జరిపారు. ప్రదర్శకులు సిస్కో గడ్డి బొమ్మలను కూడా పూడేశారు.

సిస్కో వెనక్కిపోవాలి విజయం సాధించే వరకు పోరాటం, శాంతియుత పరిష్కారం లేదు మరొక వియత్నామ్ రాబోతోంది అని ప్రదర్శకులు నినాదాలు చేశారు.

ఇక్కడి అమెరికన్ యూనివర్శిటీ భవనం స్థానం అమెరికా పతాకాన్ని విద్యార్థులు దించి వేశారు. దాని స్థానంలో లెబనాన్ పతాకాన్ని ఎగుర చేశారు.

బండిరులో తుఫాన్ హెచ్చరిక రాడార్ కేంద్రం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20 : ఆంధ్ర కోస్తాలో తుపానుల గురించి ముందుగానే ఖచ్చితమైన హెచ్చరికలు చేసేందుకు విశాఖపట్నంలో ఉపగ్రహ ఆధారిత రాడార్ కేంద్రం నెలకొల్పారు.

ఈ రాడార్ 400 కిలోమీటర్ల లోపు దూరంలో ఎక్కడ తుపాను సూచనలు కన్పించినా 6 నుంచి 24 గంటలు ముందుగానే హెచ్చరికలు చేస్తుంది.

పశ్చిమోత్తరాలు, నాలుగు సముద్రతీరాలకాలంటే తూర్పు, పశ్చిమ కొస్తాలలో నెలకొల్పనున్న ఎనిమిది రాడార్ కేంద్రాలలో ఇది ఒకటి. మిగిలిన రాడార్ కేంద్రాలు మరికొన్నిచోట్ల, మద్రాసు, భువనేశ్వర్, కలకత్తా, నాగపట్టణం, గోవా, బొంబాయిల్లో ఏర్పాటుచేస్తారు. ఇందులో భాగంగా మద్రాసులో తుపాను హెచ్చరిక పరిశోధనా కేంద్రాన్ని ఒకదానిని కూడా నెలకొల్పుతారు. ప్రతి రాడార్ కేంద్రం గ్రహణ పరిధి 400 కిలో మీటర్లు వుంటుంది. తుపానులకు సరి అయ్యే మొత్తం కోస్తా ప్రాంతాలకు ఇది ఉపయోగపడతాయి. తుపాను కేంద్రాలను ఇవి తెలియజేస్తాయి. 24 గంటల ముందుగానే కోస్తా ప్రాంతాలకు ఖచ్చితంగా హెచ్చరికలు చేస్తాయి.

లెనిన్ సందేశంలో విశ్వజనీనత

ఢిల్లీసభలో స్వరణ్ సింగ్ జోహార్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20 : రక్షణమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి శ్రీ భక్తదర్శన్ కమ్యూనిస్టు రాష్ట్రాలకు చెందిన పదుత్యవేత్తలు నిన్న సాయంకాలం ఇక్కడ జరిగిన ఒక సభలో లెనిన్‌కు ఘనమయిన జోహార్లను అర్పించారు.

ఎర్రకోట స్వాతంత్ర్యం పొందిన రోజులపాటు జరిగే లెనిన్ వేడుకలు శ్రీ స్వరణ్‌సింగ్ ఈ సభలో ప్రారంభోత్సవం చేయడం ద్వారా లెనిన్ శతజయంతి ఉత్సవాలకు ప్రారంభం చారు.

రష్యాలో జార్ ప్రభుత్వాన్ని ఎడకొట్టడంలోను, ఆ దేశంలో కొత్త సాంఘిక వ్యవస్థను ఆవిర్భవింపజేయడంలోను సాధించిన విజయం ద్వారా లెనిన్ ప్రపంచంలోని మహనీయులలో ఒకరుగా పరిగణించబడ్డారని ఆయన పేర్కొన్నారు.

కాని లెనిన్ సిద్ధాంతానికి అంతకన్నా గొప్పవాడని ఆయన అన్నారు. లెనిన్ సామ్యవాద సందేశంలో విశ్వజనీయత ఉన్నదని, అది జాతీయ సరిహద్దులను దాటి పోయిందని ఆయన చెప్పారు. ఆయనివెత నుంచి విముక్తికి లెనిన్ పేరు ఒక ఆశా చిహ్నమని, దూర దూర దేశాలలోని లక్షలాది మంది పీడిత ప్రజానీకానికి నవ సమాజ ప్రవక్త అని ఆయన జోహార్లర్పించారు.

—:o:—

గుజరాత్ పరిణామాలు మైసూరు పి. సి. సి. అధ్యక్షుని వ్యాఖ్య

బెంగుళూరు, ఏప్రిల్ 20 : గుజరాత్ సంభవించిన పార్టీ విరాయింపు ప్రభావం మైసూరు రాష్ట్రంపై పడే అవకాశం లేదని మైసూరు పి.సి.సి. అధ్యక్షుడు డాక్టర్ నాగప్ప ఆల్వా ప్రకటించారు.

జనరల్ మానెక్ షా న్యూఢిల్లీ రాక

అమెరికాలో పర్యటన పూర్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20 : అమెరికాలో పక్షం రోజుల పర్యటన అనంతరం సాయుధ దళాల ప్రధానాధికారి జనరల్ మానెక్ షా నిన్న శక్కడకు తిరిగి వచ్చారు.

జనరల్ మానెక్ షా అమెరికాలో పర్యటన సమయంలో అమెరికా సైనిక కార్యాలయం, సైనిక స్థావరాలను సందర్శించారు. న్యూయార్క్, వాషింగ్టన్, న్యూఆర్లెన్స్, సాన్ ఫ్రాన్‌సిస్కోలలో పర్యటించారు. అమెరికా సైనిక దళాల ప్రధానాధికారి జనరల్ విలియం సి. వెస్ట్‌మోర్‌లాండ్ ఆహ్వానంపై జనరల్ మానెక్‌షా అమెరికా వెళ్లారు.

జనరల్ మానెక్‌షా అమెరికా వెళ్లేటప్పుడు అక్కడ నుంచి వచ్చేటప్పుడు కూడా దారిలో లండన్‌లో ఆగి అక్కడ లార్డ్ లోయస్‌మవుంట్ బాటెన్‌ను, బ్రిటన్ సాయుధ దళాల ఉప ప్రధానాధికారిని కలుసుకున్నారు.

పాలం విమానాశ్రయం వద్ద జనరల్ మానెక్‌షాకు సాయుధదళాల ఉపప్రధానాధికారి లెఫ్టినెంట్ జనరల్ కె. ఎస్. కొత్వాల్ ప్రభృతులు స్వాగతం చెప్పారు.

లాటరీ టిక్కెట్లు

తమిళనాడు (ప్రత్యేక బహుమతులు రు. 25 (అక్షరాలా) ఇనికాక హామీలు బహుమతులున్నవి. (20-4-70) 10 టికెట్లకు రు. 22/- మైసూరు ప్రత్యేక బహుమతి రు. 5 లక్షలు (2-5-70) 10 టికెట్లు రు. 11/50 పై. రెండు రాష్ట్రములకు 20 టిక్కెట్లు రు. 32 టిక్కెట్లన్నియు రిజిష్టరుద్వారా పంపబడును. మైసూరు 1 టిక్కెట్లు 1-30 ఈ టికెట్లు C.O.P ద్వారా పంపబడును. R. లక్ష్మీపతి 19/161, ఎస్. ఎస్. సాహెబ్‌వీధి, కడప.

మీకు ఆనందాన్నిచ్చే పుస్తకాలు

1 తెల్లఖోదగడ్డ- మీ జీవితం- మీ ఆరోగ్యం- మీ సంతోషం మీ చేతిలో సుకోదగ్గ అనేక వందల అద్భుత చిట్కాలు రూ. 5-00
2 ఆధ్యాత్మ హస్తకళలు- మీరు స్వయంగా చేసికోగలిగిన సమస్త వస్తువులకు సంబంధించిన కళలు. రూ. 3-50
3 చేతిపనులు- దివ్య పరిశ్రమలకు సంబంధించిన సమస్త కళలు, కుట్టుపని, సులభంగా చేసుకోగలిగిన విధానాలు రూ. 3-50
4 మంత్రశక్తి- మీ కోరికలు నెరవేర్చుకోవటానికి విశ్వసనీయమైన వాటి అద్భుత రహస్యాలు సాధనా సూత్రాలు. రూ. 3-50.
5 జీవితరహస్యాలు- మీ జాతకచక్రములో సంస్థానాధిపతి మయం చేసుకోవటానికి అనేక విద్యలు, జాతకచక్రాలు రూ. 3-50
6 యువతీ, స్త్రీలను గురించి యువతీయువకులు తెలుసుకోదగిన అనేక అద్భుత కుతూహలం విషయాలు రూ. 3-50
7 పంచాంగము- కొన్ని అంశాలు అనుభవించుచున్నవి ఉపయోగపడని లేనప్పుడు గర్భధారణలు లేని సుందర మహిళలు. రూ. 3-50
వీటిని రచించిన ఎ. యస్. మూర్తి, యం. ఏ. పుస్తకాలు దొరకు దేశ సేవ ప్రచురణలు, దేవరకొండ, ఆంధ్రప్రదేశ్ మీకు కావలసినవి వి. పి. పోస్టు ద్వారా పంపబడును.

కృతజ్ఞత

ఈస్ట్‌కోస్టు ఆయిల్ ఎక్స్‌పెల్లర్స్ లిమిటెడ్

చేబులపల్లి (ఆంధ్రప్రదేశ్) లో తేది 19—4—70 తేదీన మా ఫ్యాక్టరీ ప్రారంభోత్సవ సమయమునకు విచ్చేసిన ప్రముఖులకు, మిత్రులకు, ఏజంట్లకు, శ్రేయోభిలాషులకు ఇదే మా హృదయపూర్వక అభివందనములు.

ఇట్లు
మేనేజింగ్ డైరెక్టర్
ఎం ఎ ఆర్. వి. సి. ప్రకాశరావు

20-4-70 నుండి సర్కస్ ప్రదర్శనలలో గొప్పమార్పు!

అన్నీ సరిక్రొత్త ఫీట్లు ప్రవేశపెట్టబడినవి!!

గ్రేట్ ఓరియంటల్ సర్కస్

గుంటూరు - స్టేడియం గ్రౌండ్సులో

రోజూ 2 ఆటలు
సా. 6-30, రా 9-45 గం.కు
ఆదివారం మధ్యాహ్నం
మ్యాటినీ 3 గంటలకు.

*

* అమెరికన్ స్ప్రింగ్ బోర్డుపై అనేకమైన అద్భుత విన్యాసాలు.
* వాలుగానున్న తీగమీద అత్యాశ్చర్యము గొలుపు సైకిల్ స్వారీ.
* సర్కస్‌లోని వివిధ రకముల జంతువులు కలసి ఒకే టేబులు మీద ప్రదర్శించుట మొదలగునవి చూడగలరు.

28-4-70 గుంటూరులో ఆఖరి ప్రదర్శనములు

1-5-70 నుండి విజయవాడ

జింఖానాగ్రౌండు లో బ్రహ్మాండమైనప్రారంభం

SUVARNA

డేవిస్ కప్ టెన్నిస్:

సింహళంపై భారత్ గెలుపు

తూర్పుమండలం ఫైనల్స్‌లో ఆస్ట్రేలియాతో పోటీచేసే అర్హత లభ్యం

బొంబాయి, ఏప్రిల్ 20 : డేవిస్ కప్ టెన్నిస్ తూర్పు మండలం ఫైనల్స్‌లో ఆస్ట్రేలియాతో పోటీ చేసే అర్హతను భారతదేశం సంపాదించుకున్నది.

భారత్, సింహళం దేశాల మధ్య ఇక్కడ జరుగుతున్న బి గ్రూపు ఫైనల్స్‌లో భారత్ నిన్న 3—0 ఆధిక్యతను సంపాదించడంతో ఈ అర్హత లభించింది.

నిన్న జరిగిన డబుల్స్ పోటీలో భారతీయ సర్వమాన్య టెన్నిస్ అసోసియేషన్ శశిమీనన్, విజయ్ అమృతరాజులు, సింహళానికి చెందిన బార్నార్డ్ పింటో, కుమారలను 6—3, 6—4, 5—7, 6—4 స్కోరుతో 80 నిముషాలలో వోడించారు.

తమ ఇష్టర్నీ డబుల్స్‌లో ఆడించాలని భారత్ కెప్టెన్ ప్రేమజిత్ లాల్ తీసుకున్న నిర్ణయం సముచితమయినదే నని నిరూపించడానికి ఈ యువకులిద్దరూ అత్యద్భుతంగా ఆడి తమ ప్రతిభను చూపించారు. విజయ్ అమృత్‌రాజ్ మొదటి సర్వీసులోనే తన ప్రావీణ్యాన్ని చూపించాడు. సింహళం జట్టులోని కుమార సర్వీసు దుర్బలంగా వుండడంతో 1, 2, 4 సెట్లలో భారతీయులకు మంచి అవకాశం లభించింది. మొదటి సెట్‌లో నాల్గో గేముతోనే కుమార సర్వీసు బ్రేక్ అయింది. రెండవ సెట్‌లో ఏడో గేములో బ్రేకు అయింది.

మూడవ సెట్‌లో సింహళ ఆటగాళ్లు పుంజుకున్నారు. ఉభయ జట్లు ఎంతో బాగా ఆడాయి. ఏడో గేములో పింటో సర్వీసుకు నిమ్నం కల్గించాడు. ఆ సెట్ సింహళీయులకు లభించింది. నాల్గవ సెట్‌లో అమృతరాజ్ కుమార్ సర్వీసును ఏడో గేములో ఓడగొట్టాడు. మొదటి రెండు సింగిల్స్ పోటీలు కూడా భారత్ నెగ్గుకున్నది.

ఈ రోజు రివర్స్‌సింగిల్స్‌లో భారత్ తరపున విజయ్ అమృత్‌రాజ్, శశిమీనన్‌లు పాల్గొంటారు.

భారత్, ఆస్ట్రేలియాల మధ్య తూర్పు మండలం ఫైనల్స్ మే 1, 2, 4 తేదీలలో బెంగుళూరులో జరుగుతాయి.

భారత క్రికెట్ జట్టు ఇంగ్లండ్ పర్యటన

మద్రాసు, ఏప్రిల్ 20 : భారత్ క్రికెట్ కంట్రోలు బోర్డు కార్యనిర్వాహక వర్గం నిన్న ఇక్కడ సమావేశమై 1971లో భారత్ జట్టు వెస్టిండీస్, ఇంగ్లండ్‌ల యాత్ర కార్యక్రమాన్ని, 1971-72 లో ఎం.సి.సి. జట్టు భారత యాత్ర కార్యక్రమాన్ని ఆమోదించింది.

భారత్ జట్టు 1971 జనవరి నుంచి మార్చివరకు కరిబియన్ ప్రాంతంలోను, ఆ తరువాత మరుసటి సెప్టెంబర్ 4 వరకు ఇంగ్లండ్‌లోను పర్యటిస్తుంది.

ఎం.సి.సి. జట్టు 1971 డిసెంబర్ నుంచి 1972 ఆరంభం వరకు భారత్‌లో పర్యటిస్తుంది.

కుస్తీ పోటీలో ప్రేక్షకుల యుద్ధం

కలకత్తా, ఏప్రిల్ 20 : ఇక్కడ రాజ్ భవన్ ఎదురుగా నిన్న వైడ్రాంలో ఏర్పాటయిన కుస్తీ పోటీలో నిన్న మధ్యాహ్నం కిటికీ టికెట్ల నిర్మాణం తగాదాలు కారణమయి, కుస్తీ పోటీ కాస్తా యుద్ధంగా తయారయింది.

ప్రేక్షకులలో కొంత మంది రివరీ నిర్మాణం పేరు చెప్పుకుంటూ ఇరువర్గాలవారు కాళ్ళు, చేతులతోనే కాకుండా కర్రలు, రాళ్ళు, అదుపు పోలీసు ఎలాగో ఎట్టి పరిస్థితిని తగ్గించేశారు.

కుస్తీ యుద్ధంలో ఒక వస్త్రాలు, ఆయాలు అగిలాయి.

గొప్ప అవకాశం! తేదీకై నిరీక్షించండి!! SUVARNA

మొదటిసారిగా ప్రపంచ ప్రఖ్యాతి వహించిన

మహిళా వస్తాదులు కూడా పాల్గొంటున్న

అంతర్జాతీయ ఫ్రీస్టయిల్ కుస్తీ పోటీలు

విజయవాడ

పి డబ్ల్యు. డి గ్రౌండ్స్ (బందరురోడ్డులో)

మా అభిమాన సినీ నటుడు, భారతశ్రీ ధారా సింగ్ మరియు సోదరుడు రణధావే మరియు ఫోను నుంచి కుమారి నోగ్రడి వరల్డు ఛాంపియన్ క్రాక్ క్లెబోర్న్ ఆస్ట్రేలియా ఛాంపియన్ సీవ్ రికకండ్ ప్రపంచ ప్రసిద్ధి చెందిన పాకిస్తాన్ మల్లయోధుడు గామా మేనల్లుడు మస్తాన్ హర్‌దార్ కెనడా ఛాంపియన్ రికివాలెస్ బ్రిటిష్ ఛాంపియన్ బ్రూనో బెకా, టైగర్ చూచా మహమ్మద్ అజాద్ మొదలగు అనేక మంది ఇతర ఛాంపియన్ వస్తాదులు పాల్గొనెదరు.

ఇంత గొప్ప కుస్తీ పోటీలు చూసే అవకాశం జారవిడువకండి!!

వ్యవసాయరంగానికి అభయహస్తం

వ్యవసాయదారులకు మేము ఈ క్రింది విషయాలలో సహాయపడగలము:

వ్యవసాయపరమైన ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక ద్రవ్యాలు మొదలైన వాటిని కొనడానికి వ్యవస్థాగత ఋణాలు వ్యవసాయదారులు, కౌలుదారులు మొదలైన వ్యవసాయ పరికరాలు కొనడానికి, కౌలుకు విద్యుత్ మోటార్లు అమర్చి కొనుటకు పేరు తీసుకోవడానికి, కొనుటలో గానీ మొదలైనవి కట్టడానికి మధ్యకాల ఋణాలు. పొలాలు, తోటలు, కోళ్ల పెంపకం, పశుపెంపకం—ఈ కళలలో అభివృద్ధి సాధించడానికి దీర్ఘకాల ఋణాలు.

వ్యవసాయ పరికరాల ఉత్పత్తిదారులకు, మంచినీటి బావులకు, తమ పరికరాలను అమ్మడం, పంపకం చేయడం ఈ రంగాలలో కూడా మేము ఆర్థిక సహాయం అందజేయగలము.



కొంటాలలో మా కేంద్ర కార్యాలయం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మెంబర్ గారు, మా మా ప్రాంతి ఆఫీసులలో మేనేజరుగారు అడగండి.

బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఊహించండి!

ఒక కప్పుడు చుక్కు రనాన్నిచ్చే కాఫీకై మీకు 5 సెకెండ్లు కావాలంటే-నెస్‌కాఫే లో ఒక కప్పుడు క్షణంలో చెయ్యొచ్చు సుమండీ!

దక్షిణ భారత దేశపు కాఫీ గింజలతో చేయబడిన 100% శుద్ధమైన కాఫీ

జీవనపూరితమైన తాజా కాఫీ-నెస్‌కాఫే!

నెస్‌లే వారి ఉత్పాదన

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. NageswaraRao at the Andhra Pradesh Press, Gandhinagar, Vijayawada-3 Editor: S. Sambhu Prasad Phone: Vijayawada 5667 & 5228